

నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు



పింగళి చిత్రపటానికి జనసేన నివాళి

# చిరస్మరణీయుడు పింగళి వెంకయ్య

**కదిరి, న్యూస్‌టుడే:** జాతీయ పతాకాన్ని రూపకర్త పింగళి వెంకయ్య దేశం మరువలేని చిరస్మరణీయుడని అధ్యాపకులు రాజ్‌మహమ్మద్ తెలిపారు. ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ పతాకాన్ని రూపొందించిన వెంకయ్య జయంతి వేడుకను ఘనంగా జరిపారు. ఆయనకు అధ్యాపకులు, విద్యార్థులు నివాళి అర్పించారు. పింగళి స్వాతంత్ర్య సమర యోధుడిగా, వ్యవసాయ దారుడు, రచయితగా గుర్తింపు పొందారన్నారు. ఆయనను దేశంలోని ప్రతి పౌరుడు స్మరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధ్యాపకులు శ్రీనివాసులు, నరేష్, బాలుగ్రాం, విద్యార్థులు పాల్గొన్నారు.

**వేమారెడ్డికూడలి, (కదిరిపట్టణం), న్యూస్‌టుడే:** జాతీయ పతాకరూపశిల్పి పింగళివెంకయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జనసేన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రతి భారతీయుడి గుండె ఉప్పొంగేందుకు కారణమైన జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యను స్మరించుకోవడం మనకర్తవ్యమని జనసేన నాయకుడు భైరవప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో అనుప్రసాద్, రమణ, మను, బషీర్, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

